# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



శుక్రవారం 11 అక్టోబర్ 2024


## జనసేన నాయకులు అతికారి కృష్ణకు
## రాష్ట్రస్థాయిలో పదవి ఇవ్వాలని పూజలు



**సిద్దవటం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** సిద్దవటం మండలం ఎస్.రాజంపేట గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో వెలసిన గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకటాద్రి మాట్లాడుతూ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణకు రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవి ఇవ్వాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశామని జనసేన పార్టీ సభ్యత్వాలు రాష్ట్ర స్థాయిలో ఎవరూ ఊహించని విధంగా క్రియాశీలక సభ్యత్వాలు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని నియోజకవర్గస్థాయిలో కూటమి అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశయాలతో ఏ పని అప్పగించినా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని రాష్ట్ర అధినాయకత్వం ఇవ్వాలని శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం జిల్లా పరిషత్ హైస్కూలు విద్యాకమిటీ ఛైర్మన్ నాగార్జున, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పెన్నానదిలో గల్లంతైన యువకుడు మృతి
### - పోస్టుమార్టం కోసం రిమ్స్‌కు తరలింపు



**సిద్దవటం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిద్దవటం లో లెవెల్ వంతెన వద్ద బుధవారం కడప బీడీ కాలనీకి చెందిన వ్యక్తి జేమ్స్(28) పెన్నానదిలో గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అదే రోజు విస్తృత స్థాయిలో గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభ్యం కాలేదు. గురువారం ఉదయం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ పర్యవేక్షణలో పెన్నానదిలో గత ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా సమీపంలో ఉన్న కంప చెట్టు వద్ద జేమ్స్ మృతదేహం లభ్యం కావడంతో పెన్నానది నుంచి వెలికి తీశారు. స్థానిక పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కాజ్‌వే వద్ద రహదారికి ఇరువైపులా పెన్నానది పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా రోడ్డు పూర్తిగా బ్లాక్ చేశామని అవగాహన లేకుండా పెన్నానదిలోకి ఎవరూ దిగకూడదని ఆయన తెలిపారు. కొత్త వ్యక్తులు ఎవరైనా కూడా ఆ ప్రాంతాల్లో ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని మండల ప్రజలకు తెలిపారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కానికై గ్రామోదయం





**బద్వేలు , అక్టోబర్ 10 ప్రభాతవార్త:** ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల తక్షణ పరిష్కానికై గ్రామోదయం కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని కలసపాడు మండలంలోని ఎగువ రామాపురం గ్రామ పంచాయతీలో మండల , గ్రామస్థాయి అధికారులతో కలిసి కలెక్టర్ మార్నింగ్‌వాక్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అన్ని వీధులలో పర్యటిస్తూ అక్కడి ప్రజల సామాజిక స్థితిగతులను తెలుసుకోవడంతో పాటు అక్కడ నెలకొన్న డ్రైనేజీ, తాగునీరు, వీధిరోడ్లు, స్మశానం తదితర మౌలిక సదుపాయాలపైసమీక్షించి సంబంధిత సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణమే చొరవ చూపాలని సూచించారు. అలాగే అంగన్వాడీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను పరిశీలించారు. గ్రామంలో నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి, తహశీల్దారు మధురవాణి, సర్పంచ్ వెంకటయ్య, పంచాయతీ సెక్రటరీ సృజన, వీఆర్వో, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నీట మునిగిన పంట పొలాలు



**వీరపునాయునిపల్లె, అక్టోబరు 10, ప్రభాతవార్త ః** వీరపునాయునిపల్లె మండలంలోని అడవిచెర్లోపల్లె జీఎన్ఎస్ఎస్ కాలువ నుండి పాపఘ్నినదికి వంకల ద్వారా నీటిని వదిలారు. అయితే యరమలపల్లె, వీరపునాయునిపల్లె, తదితర గ్రామాల్లో వంకలకు ఇరువైపులా ఉన్న పెసర, మినుము పంట పొలాల్లోకి నీరు చేరడంతో పంట మునిగిపోయింది. మరికొందరు రైతులు శనగ, నువ్వుల పంటను సాగుచేసేందుకు సేద్యంచేసి పెట్టారు. ఇక్కడ కూడా నీరు చేరడంతో ప్రస్తుత పరిస్థితుల్లో పంటను సాగు చేసే పరిస్థితులు కనిపించడం లేదు. వంకలలో పూర్తిస్థాయిలో పూడిక తీయకుండానే నీటిని వదలడంతో ఈ పరిస్థితి వచ్చిందని రైతులు అంటున్నారు. ఇప్పుడు జరిగిననష్టానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. ఇక మీదట అయినా ఈ వంకలలో పూడిక తీసిన తరువాతనే నీటిని వదలాలని రైతులు కోరుతున్నారు. అదే విధంగా నీటి ప్రవాహం ఎక్కువైతే ఇబ్బందులు వస్తాయని రైతులు అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి నష్టనివారణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఇక్కడ పూర్తిగా కొట్టొచ్చినట్లు కనపడుతోంది.

## విజలెన్స్ అధికారుల మెరుపు దాడులు
### ఉక్కిరిబిక్కిరైన అక్రమ వ్యాపారులు... నలుగురిపై కేసులు



**రాజంపేట,అక్టోబర్ 10,ప్రభాతవవార్త :** అక్రమ ఇసుక, కంకర వ్యాపారులు చేస్తున్న విక్రయ దారులపై గురువారం సాయంత్రం విజలెన్స్ అధికారులు మెరుపుదాడులు చేశారు. దీంతో నలుగురిని అదుపులోనికి తీసుకొని కేసులు కూడా నమోదు చేసినట్లు కోడూరు తాహశీల్దార్ మహబుబ్ చాన్ తెలిపారు. గురువారం వార్తా దినపత్రికలో ప్రచురితమైన "కంకర కొంటేనే ఇసుక ఇది బ్రోకర్ల మస్కా" అనే వార్తకు విజలెన్స్ అధికారులు స్పంధించారు. ఈ నేపద్యంలో విజలెన్స్ ఆర్ఐ దేవ్ సింగ్ రెవెన్యూ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ ఇసుక కంకరలను నిల్వ చేసి ఎలాంటి రాయల్టీలు, వాహన పర్మిట్లు లేకుండా రాయల్టీ బ్రోకర్ల నుంచి గ్రామం వద్యలో ప్రజలకు కాలుష్యాన్ని వెదజల్లుతూ అక్రమ విక్రయాలు చేస్తున్న దందాదారులను వీరు పట్టుకున్నారు. ఈ సందర్భంగా బైనపల్లె గ్రామానికి చెందిన మణితో పాటు మరో ముగ్గురిపై గురువారం రాత్రి కేసులు నమోదు చేసి వారిపై బైండోర్ విధించినట్లు ఆర్ఐ దేవ్‌సింగ్ తహశీల్దార్ మహబుబ్ చాన్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి రాయల్టీలు లేకుండా పర్మిట్లు లేని వాహనాల ద్వారా అక్రమంగా కంకర, ఇసుకను రవాణా చేసి బ్లాక్ మార్కెట్‌లో అధిక రేట్లకు విక్రయించే వ్యాపారులకు సహకరించేవారిపైన కూడా కఠిన చర్యలు ప్రభుత్వం పరంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి వ్యాపారులు కోడూరు పట్టణంలో అధికంగా ఉన్నట్లు కూడా తెలుస్తుందన్నారు. ప్రస్తుతం విజలెన్స్ అధికారుల తనిఖీలు తెలుసుకొని పరారైయ్యారన్నారు. నలుగురు మాత్రం దొరికారన్నారు. ఈ విజలెన్స్ దాడులు అవసరమైతే వారం రోజుల పాటు చేపట్టి పారిపోయిన అక్రమార్కులను అక్రమ రవాణా చేసే బ్రోకర్లను వీటికి సహకరించి పొరుగు జిల్లాల నుంచి తప్పుడు రాయల్టీలతో పర్మిట్లు లేని వాహనాలను పర్సంటేజీలు దండుకొని రవాణా చేయిస్తున్న అక్రమ వ్యాపారులను కూడా వదిలిపెట్టేది లేదని అవసరమైతే వారికున్న ప్రైవేటు రాయల్టీ అనుమతులను కూడా రద్దు చేసేందుకు కూడా సిపారసు చేస్తామన్నారు. మరో 3,4రోజుల్లో పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా ఇసుక కంకర రేణువులను కూడా నిల్వ లేకుండా చేస్తామని వీటిని చేపట్టేవారిని దాడులు చేసైనా పట్టుకొని తగు చర్యలు తీసుకుంటామని విజలెన్స్ ఆర్ఐ దేవ్‌సింగ్, తాహశీల్దార్ తెలిపారు. ప్రస్తుతం అదుపులోనికి తీసుకున్న వారిపై కేసులు పెట్టి ఇకపై ఇలాంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడితే ప్రభుత్వం తీసుకొనే క్రిమినల్ చర్యలకు బాధ్యులమని కూడా రాయించుకున్నట్లు తెలిఏపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే
## గ్రామోదయం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం



**ముద్దనూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం నాడు పట్టణంలోని ఐదవ వార్డు మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అధికారులతో కలిసి మండల ప్రత్యేక అధికారిని చాముండేశ్వరి దేవి పట్టణంలోని వీధులలో తిరుగుతూ ఇంటి వద్దకే వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి బాలింతలకు, పిల్లలకు ఉన్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం పట్టణంలోని వీధులలో తిరుగుతూ నేరుగా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి తాగునీటి సరఫరా, విద్యుత్, హౌసింగ్, పెన్షన్ వంటి పలు రకాల పధకాలకు సంబంధించి సమస్యలపై నేరుగా ప్రజలనే అడిగి తెలుసుకొని వీధిలైట్ల సమస్య ఉందని స్థానిక ప్రజలు తెలుపగా సంబంధిత విద్యుత్ అధికారులకు తెలిపి సమస్యను అప్పటికప్పుడే పరిష్కరించారు. తమదృష్టికి వచ్చిన ఇతర ప్రజా సమస్యలను సంబంధిత అధికారులకు తెలిపి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. డీఎన్ పల్లెలో ఏర్పాటుచేసిన చెత్త నుంచి సంపద ఎరువుల కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ వరద కిశోర్ రెడ్డి, ఈఓపీఆర్డి వీరభద్రుడు, ఏపీఎం ఇబ్రహీం, హౌసింగ్ ఏఈ రవికుమార్, విద్యుత్ ఏఈ రవి వర్మ, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురు రెవెన్యూ సిబ్బందిపై క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలు

**బద్వేలు, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** బ్రహ్మంగారిమఠం తహశీల్దారు కార్యాలయంలో వివిధ హోదాలలో పనిచేసిన పలువురు ఉద్యోగులపై చర్యలు తీసుకుంటున్నట్లు గురువారం అవినీతి నిరోధకశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గత వైసీపీ హయంలో 2020 జనవరి 24న అవినీతి నిరోదక శాఖవారు తహశీల్దారు కార్యాలయంలో దాడులు చేసి అక్రమ నగదు కలిగి ఉన్నట్లు గుర్తించి కేసులు నమోదు చేశారు. నాటి నుంచి జరిగిన దర్యాప్తులో భాగంగా అప్పటి తహశీల్దారు దైవాదీనం (ప్రస్తుతం సుండుపల్లె), డిప్యూటి తహశీల్దారు చంద్రలీల (బద్వేలు ఆర్డీవో కార్యాలయం), సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ (ఎలక్షన్‌సెల్,బద్వేలు) ఆర్ఐ రాగాల యానాదయ్య (బద్వేలు ఆర్డీవో కార్యాలయం), జూనియర్ అసిస్టెంట్ నాగేంద్రకుమార్(పౌరసరఫరాలశాఖ, కడప) వీఆర్ఏ ఖాసింపీరా (సోమిరెడ్డిపల్లె)లలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వీరిపై అభియోగాలు రుజువు కావడంతో నిబంధనల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు సంబంధిత శాఖాధికారులు తెలిపారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో వైభవంగా కలశోత్సవం



**బ్రహ్మంగారిమఠర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** దసరా ఉత్సవాలలో భాగంగా మూలనక్షత్రం సందర్భంగా కళశోత్సవం పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించినట్లు దేవస్థాన ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్యాచారిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య స్వామి, వీరంబొట్లయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి పూజలు నిర్వహించారు. అలాగే దుర్గాష్టమి అష్టమ అఖండ స్థాపనం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన అసదుద్దీన్ ఓవైసీ ఎంపీగా అనర్హుడు
### రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** భారత పార్లమెంట్‌లో పరాయి దేశానికి జై కొట్టిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఎంపీగా ఉండటానికి అర్హత కోల్పోయాడని తక్షణమే అనర్హత వేటు వేయాలని పలు రాజ్యాంగ సంస్థలకు ఫిర్యాదు చేసినట్లు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుండి ఎంఐఎం పార్టీ ఎంపీ అభ్యర్థిగా గెలుపొందిన అసదుద్దీన్ ఓవైసీ జూన్ 25న జరిగిన 18వ లోక్‌సభ ప్రమాణస్వీకార కార్యక్రమంలో తన ప్రమాణ స్వీకారం అనంతరం జై పాలస్తీనా అనే నినాదాలు చేయడం భారత దేశ ప్రజల మనోభావాలు స్వేచ్ఛాయుత వాతావరణానికి, మత సామరస్యానికి భంగం కలిగించటమేనని అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 99 ప్రకారం పార్లమెంట్ సభ్యులందరూ స్పీకర్ ఫార్మాట్లో ప్రమాణ స్వీకారం చేస్తారని, కానీ హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి భారత రాజ్యాంగ నిబంధనలకు నీళ్లు వదిలి జై పాలస్తీనా అనే నినాదాలు చేయడం ప్రక్క దేశాలైన పాలస్తీనాను భుజాన ఎత్తుకోవటమేనని అన్నారు. ఈ విశయంపై రాష్ట్రీయ హిందూ వాహిణి సంఘటన సంస్థ పరాయి దేశానికి జై కొట్టిన ఓవైసీపై చర్యలు తీసుకోవాలని కోరింది. కానీ ఇజ్రాయిల్ పాలస్తీనా దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఉందన్నారు. భారతదేశంలోని శాంతి భద్రతల దృష్ట్యా ఇక్కడి ప్రభుత్వం ఇరు దేశాలలో ఏ ఒక్కరికి కూడ సంఘీభావం తెలపలేదని అన్నారు. అయితే ఎంపీ అసదుద్దీన్ ఓవైసి చేసిన వ్యాఖ్యలు దేశంలో పెద్ద దుమారం లేపటమే కాక శాంతి భద్రతల దృష్ట్యా తాము ఎంపీ అసదుద్దీన్ ఓవైసీపై ఆర్టికల్ 102 (1) (డి) పరాయి దేశాన్ని భారతీయుడు స్లాగించడంతో రాజ్యాంగ ఉల్లంఘన జరిగిన నేపథ్యంలో అతని పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పార్లమెంట్ డిస్క్వాలిఫికేషన్ యాక్షన్ కమిటీ అలాగే పార్లమెంట్ జనరల్ సెక్రటరీలను లేఖ ద్వారా కోరుతున్నట్లు తెలిపారు. అలాగే నేషనల్ లీగల్ అథారిటి దృష్టికి కూడ ఈ విశయాన్ని తీసుకెళ్లి సుప్రింకోర్టులో పిటిషన్ వేయనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఆలూరు శరత్ బాబులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిశీలించిన డిప్యూటి కలెక్టర్



**గోపవరం, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను డిప్యూటి కలెక్టర్ వెంకటపతి గురువారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ పరిశీలన చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా ఈయన స్థానిక మండల స్థాయి అధికారులతో కలిసి మండలంలోని బేతాయపల్లె గ్రామ పంచాయతీపరిధిలోని ప్రాజెక్టు 2 కాలనీలో పర్యటించి శానిటేషన్ తాగునీరు, వీధి దీపాలు, తదితర అంశాలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈసమస్యల పరిష్కారానికి గ్రీన్ అంబాసీడర్స్ తగు సూచనలు జారీ చేశారు. అనంతరం బేతాయపల్లె అంగన్వాడీ కేంద్రాన్నిసందర్శించి కేంద్ర నిర్వహణ, పిల్లల హాజరు, ఆహార విషయాలను గురించి తనిఖీ చేసి సంబంధిత అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈయన వెంట మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

### శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో
## రతన్ టాటా మృతికి శ్రద్ధాంజలి

**రాయచోటి, అక్టోబరు 10, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం పద్మవిభూషణ్, టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా మృతికి కళాశాల అధ్యాపక బృందం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికంగా, సామాజికంగా అపార సేవలను అందించి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించిన రతన్ టాటా మృతి బాధాకరమన్నారు. పారిశ్రామికంగా దేశ ప్రగతికి రతన్ టాటా కృషి వెలకట్టలేనిదని టాటా గ్రూప్ సంస్థల ఆదాయంలో సగం పేద ప్రజల అభ్యున్నతి కోసం సహాయం చేసి దాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం రతన్ టాటా దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




## నూతన మున్సిపల్ కమీషనర్‌ని
## మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీజే సభ్యులు

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** పట్టణానికి కొత్తగా వచ్చిన మున్సిపల్ కమీషనక్ మల్లికార్జునని గురువారం ఎంపీజే సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమీషనర్‌కు ఎంపీజే సంస్థ తరపున వినతి పత్రం ద్వారా పట్టణంలో ఆవులు ఆకలికి తట్టుకోలేక ప్లాస్టిక్ మరియు వ్యర్థ పధార్థాలను తిని ఆరోగ్యానికి గురవుతున్నాయని, పట్టణ సముదాయాల్లో రాత్రి వేళలో పడుకొని వాహణదారులకు ఆటంకం కలిగిస్తున్నాయని వాహణాలను ఢీ కొని ప్రమాదాలకు గురవుతున్నారు కావున కమీషనర్ చర్యలు తీసుకోని ఆవుల యజమానులను పిలిపించి వారికి అప్పజెప్పడం లేదా గోశాలలకు తరలించవలసిందిగా కోరారు. పట్టణ ప్రజలకు ఆవులకు ప్రమాదాలు జరగకుండా కాపాడవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, వైస్ ప్రెసిడెంట్ నజీర్ బాషా, సెక్రటరీ రఫిక్, మీడియ సెక్రటరీ ఆస్లాం, మరియు కార్యకర్త అల్లా బకాష్ పాల్గొన్నారు.



### అన్నమాచార్య యూనివర్సిటీలో
## విధ్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** స్థానిక అన్నమాచార్య యూనివర్సిటీలో ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ అగర్వాల్ ఐ క్లీనిక్ ఆధ్వర్యంలో ఉచితంగా గురువారం విధ్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రపంద దృష్టి దినోత్సవం సంధర్భంగా విధ్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా డాక్టర్ సంతోష్ అంగర్వాల్ మాట్లాడుతూ దృస్టిలోపాన్ని ఎప్పటికప్పుడు చెక్‌చేయించుకొని రూపు మాపాలన్నారు. దృష్టిలోపాన్ని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. దృష్టి లోపం ఉన్నట్లయితే వైద్యులను సంప్రదించి చికిత్సను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డాక్టర్ ఎన్.మల్లికార్జు రావు, వైస్‌చైర్మెన్ చొప్ప ఎల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ డాక్టర్ ఓబుళపతి, డిప్యూటి హెచ్ఓడి డాక్టర్ ఎం.పద్మ లలిత, డాక్టర్ చెన్నయ్య, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ టి.అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్‌సెర్చ్

-అక్రమార్కులపై పోలీసుల ఉక్కుపాదం

-ప్రజలు పోలీసులకు సహకరించాలి

-రికార్డులు లేని 200వాహనాలు సీజ్ : సిఐ



రికార్డులు పరిశీలిస్తున్న సిఐ

మదనపల్లెక్రైం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

శాంతిభద్రతల పరిరక్షించేందుకు కార్డెన్‌సెర్చ్ నిర్వహించినట్లు సిఐలు రమేష్, చాంద్‌బాషా తెలిపారు. గురువారం మదనపల్లె రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామారావుకాలనీ, గౌతమినగర్, చంద్రాకాలనీ, గజ్జలకుంట, గౌతమీనగర్, చీకలిగుట్ట, ముజీబ్‌నగర్, దేవతానగర్, విజయనగర్‌కాలనీ, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో సుమారు 500మంది పోలీసులు ప్రతి ఇంటిని జల్లెడ పట్టారు. అనుమానితులను విచారించారు. వాహనాలకు రికార్డులను పరిశీలించారు. రికార్డులు లేని సుమారు 200ద్విచక్రవాహనాలు, ఆటోలను, సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో జీవించేందుకు ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, డిఎస్‌పి కొండయ్యానాయుడు ఆదేశాల మేరకు. పట్టణంలో గంజాయి, నాటుసారా అమ్మకాలను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అనుమానితులపై నిఘా పెట్టామని అనుమానితులు ఉన్నట్లయితే స్థానిక ప్రజలు పోలీసులకు తెలపాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రజలు పోలీసులకు సహకరించి అక్రమార్కులను పట్టుకోవడానికి సహకరించాలన్నారు. వాహనాలను వారికి అప్పగిస్తామన్నారు. కార్డన్‌సర్చ్‌లో సిఐలు రామచంద్ర, రమేష్, కళా వెంకటరమణ, రాజారెడ్డి, రాజారమేష్, ఎస్ఐలు, ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్స్, పోలీసు సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ - ఒకరు మతి



పీలేరు, అక్టోబరు 10 ప్రభాతవార్తః

పీలేరు- చిత్తూరు మార్గంలోని ఎంజేఆర్ సమీపంలో కేవి.పల్లె మండలం గోరంట్లపల్లె పంచాయతీ అంబువారిపల్లెకు చెందిన విశ్రాంత అటవీ శాఖ గార్డు శంకరయ్య (73) గురువారం ద్విచక్రవాహనంలో కోడిగుడ్లు కొనుగోలు కోసం చిత్తూరు మార్గంలోని ఎంజేఆర్ ఇంజినీరింగ్ కళాశాల వద్ద వెళుతున్నాడు, మోడల్‌కాలనీ విద్యుత్ ఉపకేంద్రం వద్ద ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహం ఢీకొనడంతో ఈవద్దుడు అక్కడికక్కడే మతిచెందాడు. ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పీలేరు పోలీసులు తెలిపారు.

## రైలు కిందపడి యువకుడు మృతి



పీలేరు, అక్టోబరు 10 ప్రభాతవార్తః

రైలు కిందపడి యువకుడు మతిచెందిన సంఘటన గురువారం పీలేరు పట్టణం శివారు ప్రాంతం మోడల్ కాలనీ వద్ద చోటుచేసుకుంది. కదిరి రైల్వే హెడ్‌కానిస్టేబుల్ మహబూబ్‌బాషా కథనం మేరకు పీలేరు శివారు ప్రాంతం మోడల్ కాలనీకి చెందిన సదాశివ కుమారుడు భాను ప్రకాష్(21) ఇటీవల పీలేరు- తలపుల మార్గంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి ఇతనికి చెవిలో రక్త స్రావమైంది. అప్పటి నుంచి అతను మతిస్థిమితం కోల్పోయాడు, ఈక్రమంలో గురువారం ఉదయం ఇంటి నుంచి వచ్చిన ఇతను గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మతదేహం పడి ఉన్న తీరును బట్టి ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాయని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## సబ్సిడీ ధరలకు వంట నూనె సరఫరా చేయాలి

పీలేరు, అక్టోబరు 10 ప్రభాతవార్తః



వ్యవసాయ నిపుణులు బోదేషావలి

పీలేరు ప్రాంత ప్రజలు దసరా పండుగను పురస్కరించుకుని ప్రజలకు సబ్సిడీ ధరలపై వంట నూనెల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పీలేరు ప్రకతి వ్యవసాయ నిపుణులు బోదేషావలి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి త్యాగరాజుకు గురువారం వినతిపత్రం అందజేశారు. జిల్లాలో ఇప్పటికే మదనపల్లె, రాయచోటి ప్రాంతాల్లో దాదాపు 16 కౌంటర్లు ఏర్పాటుచేసి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో పీలేరు పరిసర ప్రాంత ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన వినతిపత్రంలో కోరారు.

## 9 బ్రాందీ షాపులకు 76 దరఖాస్తులు

పీలేరు, అక్టోబరు 10 ప్రభాతవార్తః



పీలేరు డివిజన్‌లో మూడు మండలాలకు 9 బ్రాందీషాపులకు 76 దరఖాస్తులు అందినట్లు పీలేరు ఎక్సైజ్ సీఐ వి. సుబ్బారెడ్డి తెలిపారు. డివిజన్‌లో పీలేరు మండలం 6 బ్రాందీషాపులకు గాను 22 దరఖాస్తులు అందాయి, కలకడ మండలంలో 2 బ్రాందీషాలపుకు గాను 42 దరఖాస్తులు అందాయి, అలాగే కేవి.పల్లె మండలం ఒక బ్రాందీషాపుకు గాను 12 దరఖాస్తులు అందినట్లు పీలేరు ఎక్సైజ్ సీఐ వి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈనెల 11 వరకు గుడువు ఉన్నందున మరికొన్ని దరఖాస్తులు అందే అవకాశం ఉందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో వృత్తిపరమైన అవగాహన




పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిఫ్ నిర్వహిస్తున్న దశ్యం


పీలేరు, అక్టోబరు 10 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని కలికిరి మండలంలో ప్రభుత్వ పాఠశాల కలికిరి విద్యార్థులకు ఒకేషనల్ ఇంటర్న్‌షిప్ నిర్వహించారు. మంగళవారం పీఎం శ్రీ స్కూల్స్‌లో నిర్వహిస్తున్న ఒకేషనల్ కోర్సుల్లో పని అనుభవంలో భాగంగా పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు టైమ్స్ సెంటర్ ఫర్ బెర్నింగ్ లిమిటెడ్ కంపెనీ తరఫున ఒకేషనల్ కోఆర్డినేటర్లు కార్తీక్, శ్రీను, కలికిరిలోని సనా సూపర్ మార్కెట్ నందుషాపింగ్‌ను విద్యార్థులు సందర్శించారు. రిటైల్ రంగానికి సంబంధించిన పలు విషయాలు యాజమాన్యం అమరనాథరెడ్డి నుంచి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్తులు పాఠశాల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం అభినందించారు.

## బుడ్డశనగ పంపిణీ పరిశీలన

పెండ్లిమర్రి, అక్టోబరు 10, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని ఇసుకపల్లె, రంపతాడు, మొయిళ్ల కాల్వ గ్రామ రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ చేసిన బుడ్డశనగ విత్తన పంపిణీ కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత వరకు మండలంలో 1438 క్వింటాళ్ల బుడ్డశనగ విత్తన పంపిణీ జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు సోమవారం నుంచి విత్తన పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి సిబ్బంది నాగలక్ష్మీ, సుధీర్‌కుమార్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



## ట్రాన్సెట్ మార్నింగ్ వాక్ ప్రోగ్రాం



పెండ్లిమర్రి, అక్టోబరు 10, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన పెండ్లిమర్రి గ్రామ పంచాయతీలో గురువారం మండల ప్రత్యేక అధికారి సాయిగ్రేష్మ ఆధ్వర్యంలో కార్యకలాపాలు, వనరులు, నష్టాల గురించి పరిశీలించి చర్చించడం జరిగింది. గ్రామాల్లో తిరిగి చెత్త సంపద కేంద్రం వద్ద హరిత రాయబారులను గౌరవించి వారికి తేనీరు ఇచ్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, పంచాయతీ సర్పంచ్ నాగమల్లారెడ్డి, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీపతి, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నరపసాద్, ఏఈ ముజిబ్, ఎలక్ట్రికల్ ఏఈ జయరామయ్య, ఏపీవో ఓబులమ్మ, ఐసీడీఎస్ ప్రాజెక్టుఅధికారి కల్పన పాల్గొన్నారు.

## ఘనంగా దసరా ఉత్సవాలు

జమ్మలమడుగు, అక్టోబరు 10, ప్రభాతవార్త:



దసరా నవరాత్రి ఉత్సవాలను ఏపీఎస్ ఆర్టీసీ జమ్మలమడుగు డిపో గ్యారేజీలో విద్యుత్తు దీపాలంకరణతో ఘనంగా నిర్వహించడం జరిగింది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు దుర్గాష్టమి సందర్భంగా గ్యారేజీలో డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్, అసిస్టెంట్ మేనేజర్ పెద్దిరాజు గ్యారేజీ మెకానిక్ ఇంజినీర్ కంబగిరి స్వామి, డిపో ఉద్యోగులు కలిసి ప్రత్యేక పూజలను జరిపి మధ్యాహ్నం అన్న తీర్థ ప్రసాదాలను ఉద్యోగులకు, ప్రయాణికులకు అందించడం జరిగింది.

## దేశంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ




కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:

దేశం, రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అవతరిస్తుందని, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి సుందరరామరాజు పిలుపునిచ్చారు. గురువారం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ అధ్యక్షతన కడప నగరంలోని ఐఎంఏ హాలులో అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో ప్రొద్దుటూరుకు చెందిన ఒంటెద్దు ప్రదీప్‌రెడ్డిని పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రులలో ఎక్కువ మంది రాయలసీమ వాసులై ఉండి కడప జిల్లాలో ఉక్కువ పరిశ్రమ ఏర్పాటుకు చిత్తశుద్ధితో పనిచేయలేక పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని ఆయన వాపోయారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు మూడు ప్రదేశాలలో శంకుస్థాపనలు చేసి కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని వృథా చేయడం తప్ప నిరుద్యోగుల పట్ల, కడప జిల్లా అభివృద్ధి పట్ల ఎటువంటి ప్రేమ లేదని ఆరోపించారు. ఉక్కు పరిశ్రమ, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపైన, కడప-బెంగళూరు రైల్వే పనులపై ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీరం సుభాష్‌చంద్రారెడ్డి, అగ్రామి మహిళా సమితి రాష కార్యదర్శులు కోటపాటి సుబ్బమ్మ, హిమబిందు, డా.జీవీ సుబ్బయ్య, అడ్వకేట్, అనంతపురం నుంచి పృథ్వీ, సత్యసాయి నుంచి పోతులయ్య, అఖిల భారత విద్యార్థి బ్లాక్ కడప జిల్లా కన్వీనర్ సగిలి రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఆర్జేడీపై చర్యలు తీసుకోవాలి

- రెగ్యులర్ ఆర్‌జేడీని నియమించాలి

- పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు




కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:

బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రాయలసీమ ప్రాంత రీజనల్ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న రవి అక్రమాలపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని, అలాగే రెగ్యులర్ ఆర్‌జేడీని నియమించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడప నగరం, పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్‌గా ఉన్న రవి జిల్లాలోని ఇంటర్ విద్యా వ్యవస్థను శాసిస్తున్నారన్నారు. ఈయన డీవీఈవోగా ఉన్నప్పుడు ఎయిడెడ్ కళాశాలలో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు, ఆర్‌ఐవోగా ఉన్నప్పుడు ప్రైవేటు జూనియర్ కళాశాలలో పర్మిషన్లు విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్జేడీగా ఉన్న సమయంలో కూడా రాయలసీమ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ అలాగే రెగ్యులర్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ట్రాన్స్‌ఫర్లలో లక్షల రూపాయలు వసూలు చేసినట్లు చర్చ జరుగుతోందన్నారు. గతంలో కడప ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆయన ప్రిన్సిపల్‌గా ఉన్న కళాశాలలో విద్యార్థినిని లైంగిక వేధింపులకు పాల్పడిన వారికి వత్తాసు పలికి కేసులో ఇరుక్కున్న విషయం తెలిసిందే అన్నారు. రాజకీయ పలుకుబడితో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను శాసిస్తున్న ఆర్జేడీ రవి అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని కోరారు. లేకపోతే రాయలసీమ వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌యూ నాయకులు నాగేంద్ర, అయ్యన్న, గోపీ, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి

అట్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:



అట్లూరు మండలం లోని వేమలూరు గ్రామానికి చెందిన నడివీధి పెద్ద బ్రహ్మయ్య కుమారుడు నడివీధి నవీన్ 20 సం. బుధవారం భాకరాపేట -కనుమలోపల్లె రైల్వే లైన్ సమీపంలో ఎదురుగా వస్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు వెంటనే సమాచారం తెలుసుకున్న అట్లూరు వైసీపీ మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధా దృష్టికి తీసుకెళ్లి కడప రిమ్స్ లోని మార్చురీ గదికి వెళ్లి భౌతిక దేహాన్ని సందరిర్శంచి వెంటనే పోస్టుమార్టం చేయాలని సంబంధిత వైద్యాధికారులను ఆదేశించడంతో త్వరితగతిన వైద్యాధికారులు స్పందించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు మృతునికి అమ్మానాన్న ముగ్గురు అక్కలు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## రాష్ట్ర వైసీపీ సగర విభాగం అధ్యక్షులుగా బంగారు శీనయ్య

బద్వేలు అర్బన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



రాష్ట్ర వైసీపీ సగర విభాగం అధ్యక్షులుగా బద్వేలుకు చెందిన బంగారు శీనయ్యను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తనకు పదవి వచ్చేందుకు సహకరించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లి గూడెం పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేను అందజేసి శాలువాతో సత్కరించి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వైసీపీ సగర విభాగం అధ్యక్షులుగా బంగారు శీనయ్య నియమితులు కావడంతో ఆయనకు ఎమ్మెల్సీ డిసి.గోవింద రెడ్డి, యువనాయకులు ఆదిత్యరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ స్టేట్ డైరెక్టర్ సుందరరామిరెడ్డి, మాజీ కుడా చైర్మన్ గురుమోహన్, వైవీయూ పాలకమండలి సభ్యులు కొండపల్లి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు సాయిక్రిష్ణ, గోపాలస్వామి, చెవుల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శీనయ్య మాట్లాడుతూ సగరులు ఆర్థికాభివృద్ధి సాధించడంతోపాటు అన్ని రంగాలలో ముందుండేలా తనవంతు కృషిచేస్తానన్నారు.

## రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు

రాయచోటి, అక్టోబరు 10, ప్రభాతవార్త:



రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. రతన్ టాటా మృతితో దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని ఆయన సేవలను కొనియాడారు. ఎంత ఎదిగినా నిరాడంబరంగా సాగిన వారి జీవనం ఎందరికో ఆదర్శనీయమన్నారు. ఉన్నత భావాలు గల మానవతావాదిని కోల్పోవడం తీవ్ర విచారకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆయన ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు శ్రీకాంత్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రాయచోటి, అక్టోబరు 10, ప్రభాతవార్త:

వీరబల్లిలోని బాలుర గురుకుల పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ ఆసిఫా సుల్తాన్ అన్నారు. ఆమె గురువారం హాస్టల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మెనూ ప్రకారమే భోజనం వండి ఇవ్వాలన్నారు. పిల్లల విషయంలో ఎవరు కూడా రాజీ పడే ప్రసక్తే లేదని పిల్లలకు ఏమి వచ్చినా హాస్టల్ వార్డెన్‌దే బాధ్యత అని ఆమె వార్డెన్‌కు సూచించారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పులివెందుల రూరల్, అక్టోబరు 10, ప్రభాతవార్త :

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని ఆర్డీవో గణేష భానుశ్రీ అన్నపూర్ణ ప్రత్యూష అన్నారు. గురువారం పులివెందులలోని ఎర్రగుడిపల్లెలో గ్రామోదయం, నగరోదయం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఆమె వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, కమీషనరు రాముడు, సీడీపీవో శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం.. నయనం ప్రదానం



వేంపల్లె, అక్టోబరు 10, ప్రభాతవార్త :

సర్వేంద్రియానాం.. నయనం ప్రదానం అని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా గురువారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు పులివెందులకు చెందిన స్నేహిత అమృతహస్తం సేవా సమితి నేత్రసేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కంటి చూపును కాపాడుకోవడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కంటి చూపు మెరుగు పరచుకునేందుకు మనం తీసుకునే ఆహారంలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డక్టార్ సుబ్రహ్మణ్యం, ధ్రువకుమార్‌రెడ్డి, రామకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, ఆరుసేర్ల సుబ్బరాయుడు, వేమయ్య, వేమా రాజా, బద్రి, వెంకటేష్, మాస్, నాగరాజు, రవి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## డీఈని కలిసిన ఎంపీటీసీ జి.వి.రమణ

వేంపల్లె, అక్టోబరు 10, ప్రభాతవార్త :

పంచాయతీ రాజ్ డీఈగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్‌రెడ్డిని గురువారం వేంపల్లె ఎంపీటీసీ సభ్యుడు జి.వి.రమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులు, తదితర వాటి గురించి ఆయన డీఈతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కావలి భానుకిరణ్, పోతిరెడ్డి శివ, కోనేటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## 14 నుండి పల్లె పండుగ కార్యక్రమాలు

గాలివీడు, అక్టోబర్ 10(ప్రభాతవార్త):



మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో గల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందని గాలివీడు మండల ఎంపీడీఓ జవహర్‌బాబు పేర్కొన్నారు. పల్లె పండుగ పేరుతో ఈ నెల 14 నుంచి 21 వరకు ఆయా గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మండలంలోని ప్రజాప్రతినిధులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఆగస్టు 23వ తేదీన ఒకే రోజున గ్రామాల్లో జరిగిన ఉపాధి గ్రామసభల్లో సీసీ రోడ్ల గ్రామసభ తీర్మానం పంపిన వాటికి ఈ కార్యక్రమం ద్వారా పల్లెల్లో సిమెంట్ రోడ్ల పనుల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ గ్రామసభల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. గ్రామసభల్లో ఆమోదం తీసుకున్న అభివృద్ధి పనులను దశల వారీగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మండలంలో పల్లె పండుగ షెడ్యూల్ ఇలా.. 14న అరవీడు, గోరాన్‌చెరువు, 15న ప్యారంపల్లి, ఎగువగొట్టివీడు, 16న కొర్లకుంట, నూలివీడు, 17న పూలికుంట, పందికుంట, 18న గుండ్లచెరువు, గరుగుపల్లి, 19న గాలివీడు, సీసీ పల్లి పంచాయతీలలో పల్లె పండుగ కార్యక్రమాలు జరుగునని ఎంపీడీఓ ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామోదయం కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పర్యటన



రాజుపాళెం, అక్టోబరు10, ప్రభాతవార్త.

రాజుపాళెం గ్రామంలో గురువారం గ్రామోదయం కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్‌నాయక్ మండలస్థాయి అధికారులతో కలిసి యస్‌సి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వీధిదీపాలు, అంగన్‌వాడిల పనితీరు, ఆరోగ్యశాఖ అధికారులు, కార్యకర్తలు విధులు, గ్రామ పంచాయితీల పారిశుద్ధ్యం నిర్వహణ, చెత్తనుండి సంపద కేద్రం నిర్వహణ, గ్రీన్‌అంబాసిడర్ల పనితీరు వారికి బకాయి జీతాలు, గ్రామంలో పన్నులు చెల్లింపులు, విద్యుత్‌శాఖ, పంచాయితీ ఆదాయం, ఉపాధిహామి నిధులు నిర్వహణ వంటి అంశాలపైన సంబంధిత అధికారులతో చర్చించారు. యస్‌సి కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. చెత్తను ఒడి సంపద కేంద్రంను పరిశీలించి మండలంలో ఒక కేంద్రమైనా పూర్తి స్థాయిలో నిర్వహించుటకు అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి షాకీర్‌ఆలీఖాన్, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఏపిఓ లక్ష్మీనారాయణ, ఏఇ వేణుగోపాల్, సాయినరేష్, అంగన్‌వాడి, ప్రాదమిక ఆరోగ్యకేంద్రం సూపర్‌వైజర్లు, ఆర్ఐ హుసేన్‌రెడ్డి, సెక్రటరిలు బాబు, పణీంద్రారెడ్డి, జెఇ కరుణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రతన్ టాటాకు మాజీ సైనికులు నివాళులు



నివాళులర్పిస్తున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతిపట్ల మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాజీ సైనికులు ఆయనకు నివాళులర్పించారు. గురువారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని రతన్‌టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి లోకేష్ యువసేన ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధికి, నిరుద్యోగులకు, స్వచ్ఛందసంస్థలకు, దేశ సేవకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. రతన్‌టాటాకు భారతరత్న అవార్డు ఇవ్వాలంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, నాదెళ్ళ రామన్న, గల్లా భాస్కర్, రమణ, మాజీ సైనికులు పాల్గొన్నారు.

## తెట్టు సెక్రటరీగా రామప్పనాయుడు

కురబలకోట, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



మండలంలో పలువురు సెక్రటరీలు బదిలీలు కాగా వారి స్థానంలో కొత్త సెక్రటరీలు విధుల్లో చేరారు. తెట్టు గ్రామ సెక్రటరీగా రామప్పనాయుడు, ఎర్రబల్లికు రెడ్డిశేఖర్, చింతమాకులపల్లెకు ప్రశాంతి, మట్లివారిపల్లెకు చంద్రకళ, ముదివేడుకు నరసింహులు, దాదంవారిపల్లెకు మదుకుమార్, పిచ్చలవాండ్లపల్లెకు గాయత్రి, వనమరెడ్డిగారిపల్లెకు(పెద్దపల్లె) ఫిరోజ్, నందిరెడ్డిగారిపల్లెకు రఘునాథ్, కనసానివారిపల్లెకు నాగరాణి, కడపక్రాస్‌కు శివకుమార్, అంగళ్ళుకు ఉదయ్‌కుమార్‌లు కొత్త సెక్రటరీలుగా నియమితులయ్యారు. కురబలకోటకు ఇదివరలో పనిచేస్తున్న శేషగిరి కుమార్ యదావిధిగా ఉన్నారు.

## ఆత్మవిశ్వాసంతోనే విజయం తథ్యం



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం

కురబలకోట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

ఆత్మవిశ్వాసంతో అవరోదాలపై ఆదిపత్యం సాధించ గలిగితే విజయం తథ్యమని మోటివేటర్ ప్రొపెసర్ డాక్టర్ ప్రదీఫ్‌కుమార్ అన్నారు. గురువారం మిట్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తాము అనుకొన్న లక్ష్యాలను సాధించాలనే తపన ఉంటుంది. కాని వారిలో కొంతమంది మాత్రమే తాము అనుకొన్న లక్ష్యం వైపు పయనించి విజయం సాధిస్తారన్నారు. లక్ష్యం గురించి ఆలోచించి వారు అవరోదాలు దాటుకొంటూ లక్ష్యసాధనకు అనువైన మార్గాన్ని ఎంచుకొని తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విజయంవైపు సాగాలన్నారు. కళాశాలలో విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు మెండుగా ఉండాయి సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో విభాగాదిపతి డాక్టర్ చొక్కనాదం, వైస్ ప్రిన్సిపాల్ రామనాథం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

కడప లీగల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:

కడప నగరం రిమ్స్ ఆవరణలో ఉన్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ నందు గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించినట్లు సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1992, అక్టోబరు 10న డిప్యూటీ సెక్రటరీ జనరల్ రిచర్డ్ హంటర్ సహకారంతో తొలిసారిగా ఈ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం జరపబడింది. అప్పటి మానసిక కార్యదర్శి యూజీన్ బ్రాడీ సూచన మేరకు 1994లో తొలిసారిగా ప్రపంచ వ్యాప్తంగా మానసిక ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచడం అనే నేపథ్యంతో ఈ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ప్రాముఖ్యతను తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2024 యొక్క థీమ్, పనిలో మానసిక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కు, ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100 తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ డాక్టర్లు వంశీకృష్ణ, సురేష్, సాహిద్ బాషా, సుబ్రమణ్యం, లక్ష్మీనారాయణ, మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులు పాల్గొన్నారు.

